జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 18 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 4

## పేదల పాలిట దేవుడు డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక హృదయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న 46వ డివిజన్ లోని సందిరి వెంకటయ్య ఆరోగ్య పరిస్థితిని డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాణాల లక్ష్మణ్ ద్వారా తెలుసుకున్న యువ నాయకుడు తుమ్మల యుగంధర్ యొక్క కుటుంబ ఆర్థిక,సామాజిక,ఆరోగ్య పరిస్థితి నీ అర్థం చేసుకుని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు ద్వారా రూ 2,75,000 లఎల్ ఓ సి చెక్కును వారి కుమారుడు సందిరి విజయ్ కు అందచేశారు.ఇంటి పెద్దకు అనారోగ్యమై ఆర్థిక పరిస్థితి బాగాలేక వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో మా కుటుంబ పెద్ద వెంకటయ్య నిండు ప్రాణాలు కాపాడిన

మిగతా 2 లో...




## నిబంధనల మేరకు.. అత్యధిక పరిహారం అందిస్తాం..

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- సింగరేణి మండలం బాజుమల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాలలో భూ సేకరణ పరిహారం రేటు నిర్ధారణకు రైతులతో చర్చించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లో సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం రేటు నిర్ధారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించామని అన్నారు. బాజుమల్లాయిగూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద

మిగతా 2 లో...



## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు


### విజయవాడ, డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి.ఈ ప్రాంతం నుంచి తరచూ మధిర,ఖమ్మం,కొండపల్లి,విజయవాడ,హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని,కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు.స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటుమూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ –1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు.స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని

మిగతా 2 లో...

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారుల తనిఖీ సంబంధిత అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ధాన్యం కొనుగోలు

మిగతా 2 లో...

## ప్రజావాణి కి సమయపాలన పాటించని అధికారులు

- విధుల నిర్వహణ పరిస్థితి ఏమిటి అంటున్న ప్రజలు



**కల్లూరు, నవంబర్ 17, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలపై మండలంలోని అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సామూహిక సమస్యల పరిష్కారానికై సత్వర పరిష్కారం తో ప్రజలకు తగు న్యాయం చేయాలంటూ చేపట్టిన కార్యక్రమానికి కల్లూరు మండలంలో అధికారులు దుమ్మా కొడుతున్నారు. సోమవారం కల్లూరు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి 10 :42 నిమిషాలు కావస్తున్నా గాని అధికారులు రాకపోవడం సమయపాలన పాటించక పోవడంతో కాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి, ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కే విధంగా అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారింది మాకు వేరే పనులు ఉన్నాయంటూ వేరే ఊర్లు వెళ్లి వస్తున్నాం అంటూ కాకమ్మ కథలు చెప్పి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సమయపాలన

మిగతా 2 లో...

## ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నాణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు

(మొదటి పేజీ తరువాయి...)

బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.విజయవాడ–డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ– డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు.ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని,ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి,వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు,నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల పాలిట దేవుడు డాక్టర్ తుమ్మల యుగంధర్

(మొదటి పేజీ తరువాయి...)

దేవుడు డాక్టర్ యుగంధర్ ని కుటుంబ సభ్యులు రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 22 నెలల కాలంలో తుమ్మల యుగంధర్ ఒక్క మా 46 వ డివిజన్ పరిధిలోనే రూ 15,00,000 లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కులు అందచేస పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందని,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధి,సంక్షేమం తో ముందుకు వెళ్తుంటే తనయుడు యుగంధర్ ప్రజల కనీస అవసరాలు విద్యా, వైద్యం, ఉపాధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నియోజక వర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. సమస్య ఉన్నదని సామాన్యుడు తలుపు తట్టినా వెంటనే పరిష్కరించడం పరిపాటిగా పెట్టుకున్నారు. ఖమ్మం నగరాన్ని హైద్రాబాద్ కు దీటుగా నిలబెట్టాలని శ్రమిస్తున్నాడని అన్నారు.వారి వెంట డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు ఉన్నారు.

## ప్రజావాణి కి సమయపాలన పాటించని అధికారులు

(మొదటి పేజీ తరువాయి...)

పాటించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న గాని సంబంధించిన అధికారులు సైతం పట్టించుకోకపోవడం స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులు అసలు కల్లూరులో ఉంటున్నారా లేదా అని ప్రజా సమస్యలు పట్టించుకుంటున్నారు లేదా అని ఆగ్రహించిన సందర్భాలు ఉన్న కల్లూరు డివిజన్ కేంద్రానికి సబ్ కలెక్టర్ ఉన్నా, పరిశీలిస్తారు మన ఉద్యోగాలపై భద్రత ఉండదు విధులు సక్రమంగా నిర్వహించాలి అనే బాధ్యతను వదిలేసి ఇష్టా రీతిగా సమయపాలన పాటించకుండా ప్రజావాణి కార్యక్రమానికి డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలు ఏమిటి వీళ్ళ పనితీరు మారేనా ప్రజా సమస్యలు గాలికి వదిలేసి సొంత ప్రయోజనాల కోసం సొంత పనులు కోసం కష్టపడే అధికారులు తప్ప ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహణ చేయకపోవడంతో కల్లూరు మండలంలోని అన్ని ఆఫీసుల్లో ప్రజా సమస్యల దరఖాస్తులు కొండల పెరుగుతూ పెండింగ్ ఎక్కడివి అక్కడే ఉన్నాయి తరచూ ప్రజలు ఆఫీస్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు దీనిపై అధికారులు స్పందించి మండల ఆఫీసులలో ఉన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలంటూ కల్లూరు మండల ప్రజలు కోరుతున్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు.రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు.2022 నుంచి భూముల ధరల సవరణ జరగలేదని, భూముల ధరల సవరణ జరిగినా కూడా 10నుంచి 15శాతంకంటే ఎక్కువ పెరగదని, రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతి సంవత్సరం 11 శాతం చొప్పున పెంచి ఎకరం విలువ 3 లక్షల 59 వేల అవుతుందని, వీటికీ 4 రెట్లు పెంచి 14 లక్షల 37 వేలు, అదనపు విలువ పెంచితే 14 లక్షల 50 వేల వరకు మాత్రం పరిహారం ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చివరికి బాజుమల్లాయిగూడెం గ్రామ రైతులకు ఎకరానికి 15 లక్షలు, రేలకాయపల్లి గ్రామ రైతులకు ఎకరానికి 16 లక్షల రూపాయలు భూమికి పరిహారం అందుతుందని అన్నారు. భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, ఇతర నిర్మాణాలకు విడిగా పరిహారం అందిస్తామని అన్నారు.ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిన తేది ముందు నుంచి 3 సంవత్సరాల వరకు లావాదేవీలు పరిశీలించి సరాసరి ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. భూములలో ఏవైనా పరికరాలకు, నిర్మాణాలకు పరిహారం మిస్ ఐతే దరఖాస్తు అందిస్తే మరో సారి పరిశీలించి పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు.రైతులను అనవసరంగా మభ్యపెట్టి మోసం చేయాలనే ఉద్దేశం జిల్లా యంత్రాంగానికి లేదని, రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, చర్చించి సాధ్యమైనంత మేరకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ఎకరానికి 35 నుంచి 40 లక్షల చొప్పున పరిహారం ఇప్పించాలని, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఒత్తిడి తగ్గేనా?

**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి :** విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి కారణంగా అనేక మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్, వృత్తి విద్యా కోర్సులలో ప్రవేశించడానికి కోచింగ్ తీసుకునే విద్యార్థులకు అవసరమైన మేరకు మానసిక ఆరోగ్య రక్షణ దొరకడం లేదు. కఠినమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యం భయానికి దోహదం చేస్తుంది. ఈ పరిస్థితి కొన్నిసార్లు తీవ్ర పరిణామాలకు దారి తీస్తోంది. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం తల్లితండ్రుల బాధ్యత మాత్రమే కాదు, నేటి విద్యా వ్యవస్థ అనివార్యత కూడా. విద్యా సంస్థలు విద్యార్థులకు మానసిక ఆరోగ్య సహాయ సేవలు, ఒత్తిడి నివారణ కార్యక్రమాలను అందించడం అవసరం. ఒక చరిత్రాత్మక తీర్పులో భారత సుప్రీంకోర్టు 'సుఖ్ దేవ్ సాహా వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం' కేసు (2025 జూలై 25)లో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవన హక్కులో అంతర్భాగంగా ప్రకటించింది. ఈ తీర్పునకు 17 ఏళ్ళ 'నీట్' అభ్యర్థి విషాద మరణం కారణం. తీర్పును అనుస రించి భారత దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశా లలు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ కేంద్రాలు, రెసిడెన్షియల్ అకాడ మీలు, హాస్టళ్ళు సమగ్ర మానసిక ఆరోగ్య రక్షణ చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్.రవీంద్ర భట్ అధ్యక్షతన ఒక జాతీయ టాస్క్ ఫోర్స్ను గౌరవనీయ సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలపై చర్చించటం, విద్యార్థుల ఆత్మహత్యలను తగ్గించడానికి నివారణ చర్యలను సూచించడం, దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్య సహాయ వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ టాస్క్ ఫోర్స్ ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలో యూజీసీ అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో మానసిక ఆరోగ్య సహాయం తప్పనిసరి చేసింది. కళాశాలలు అర్హత కలిగిన కౌన్సిలర్లను నియమించుకోవాలి. సురక్షిత, మౌలిక వసతులు కల్పించాలి. వాస్తవిక అకాడమిక్ లక్ష్యాలనే విద్యార్థులకు విధించాలి. అతిగా ఆంక్షలతో కూడిన అవాస్తవమైన లక్ష్యాలు విధించకూడదని కళాశాలలను యూజీసీ ఆదేశించింది. విద్యార్థులకు నిరంతర సహాయాన్ని అందించే స్పష్టమైన వ్యవస్థ లను ఏర్పాటు చేస్తూ, భరోసా కలిగిన వాతావరణాన్ని ఏర్పర్చే దిశగా మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మార్గదర్శకాలను అన్ని శ్రేణుల్లో ఉన్న విద్యా సంస్థల్లో బాధ్యతాయుతంగా, నిబద్ధంగా అమలు జరపాలి.

## నవ శకం ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాలకు దుప్పట్ల పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి :** మధిర పట్టణంలో నవ శకం ఆధ్వర్యంలో ,ఆదరణ ఫౌండేషన్ ,మరియు ఆర్కే ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు, చలి తీవ్రత పెరగడంతో సోమవారం దుప్పట్లు పంపిణీ జరిగింది, ఈ కార్యక్రమంలో నవతరం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మధిర నవ శకం, ఇన్చార్జ్ మోదుగు కిరణ్, వారి సతీమణి మోదుగు స్పందన, ఖమ్మం జిల్లా పిఆర్టియు ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీను కోట జయరాజు పోలే సుధాకర్ వేము రాములు గుండ్ల రత్నబాబు వేల్పుల పవన్ మాగి ముఖేష్ ఇరుగు పుల్లారావు, అమ్మ శ్యామ్ మరియు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ, ఆదరణ సేవ, ఫౌండేషన్ చైర్మన్ ,నిస్సిహరిని, తదితరులు పాల్గొన్నారు

## రైతులకు యూరియా బస్తాల గోడౌన్ ప్రారంభం



**ముదిగొండ నవంబర్ 17(ప్రజాజ్యోతి )** న్యూ లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం తో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి సహాయ సహకారంతో రైతులకు యూరియా బస్తాల సెంటర్( గోడౌన్ )ను ముదిగొండ మండల ఏ ఓ సరిత కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్ ప్రారంభించి రైతులకు యూరియా పంపిణీ చేసారు యూరియా సెంటర్ రావటానికి క్ృషి చేసిన మాజీ సర్పంచ్ మహ్మద్ అజ్గర్ కు రైతులు క్రృతజ్ఞతలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం మాజీ సర్పంచ్ వాకధాని కన్నయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ , ముదిగొండ సొసైటీ సి ఇ ఓ భాషా, సిబ్బంది, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్ మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శ్రీనివాసరావు కొట్టే శ్రీరాములు మహమ్మద్ జాఫర్ నజీర్ పేరం గోపి అబ్దుల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యన్నం వెంకట్రావు గారి చిత్రపటానికి నివాళులర్పించిన డా. కోట రాంబాబు



**మధిర ప్రజా జ్యోతి:** మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి యన్నం వెంకటరావు గారు అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం పొందగా వారి దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కటికల సీతారాం రెడ్డి, మందడపు శ్రీను, కన్నెబోయిన సీతారామయ్య, కోట డేవిడ్, చిలకా సత్యం, మేకల రమేష్, గుండ్ల రత్నబాబు, నంద్యాల మాధవరావు, బత్తినేని శ్రీనివాసరావు, నాగభూషణరావు, పోతినేని కోటేశ్వరరావు, వెంపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలి

♦ జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ డిమాండ్



**ముదిగొండ నవంబర్ 17(ప్రజా జ్యోతి) :**ముదిగొండ గ్రామస్తులు, విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. గత రెండు మూడేళ్లుగా ముదిగొండ గ్రామ నడిబొడ్డున మూడు వైన్‌షాపులు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ వైన్‌షాపులు పాఠశాల, కళాశాల, గ్రామ పంచాయతి, ప్రభుత్వ ఆస్పత్రి, వెటర్నరీ ఆస్పత్రి, సొసైటీ కార్యాలయం, వెలుగు కార్యాలయం,మసీదు,పాల కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాలకు చాలా దగ్గరగా ఉండటంతో మహిళలు, విద్యార్థులు భయంతో వెళ్లిపోవాల్సి వస్తోంది. సాయంత్రం సమయంలో ఈ దుకాణాల వద్ద ఎక్కువగా రద్దీ ఉండటంతో చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముదిగొండ గ్రామంలోని వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మధు వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, శ్రీనివాస శబరి వైన్స్ యజమానులకు కూడా దుకాణాలు మార్చాలని కమిటీ తరపున లేఖలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, ఐఎన్‌టియూసీ మండల అధ్యక్షులు ఉసికెల రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఉండేటి శ్రీనివాసరావు, ముదిగొండ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె. గురవయ్య, లెక్చరర్ మారకాల సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సీఈఓగా ప్రమోషన్ పొందిన షేక్ భాషా కు సన్మానం

● జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్



**ముదిగొండ నవంబర్17 (ప్రజా జ్యోతి):**ముదిగొండ సహకార సంఘం సిఓగా ప్రమోషన్ పొందిన షేక్ భాషా ను న్యూ లక్ష్మీ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ మహ్మద్ అజ్గర్, ముదిగొండ మాజీ జెడ్ పి టి సి పసుపులేటి దేవేంద్రం,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్, పోతు రాజు పురుషోత్తం,కొట్టే శ్రీనివాస్, మారుతి వీరయ్య మాజీ సర్పంచ్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తా

● అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్. నజీర్ పాషా



**తల్లాడ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన షేక్ నజీర్ పాషా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఖమ్మంలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఆయనకు ఉపాధ్యక్షులుగా నియమించారు. గత సుదీర్ఘ కాలం పాటు గ్రానైట్ లో నిర్వహిస్తున్న నజీర్ పాషాను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాషాను అధ్యక్షులు నునావత్ కిషన్, గౌరవాధ్యక్షులు అదాలత్ నరేందర్, గౌరవ సలహాదారు ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ షేక్. జానీ శాలువాలతో సన్మానించారు. అనంతరం నజీర్ పాషా మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని వెల్లడించారు. ఇంతటి అవకాశం కల్పించిన గ్రానైట్ ప్రతినిధులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు హుస్సేన్ త్వరగా కోలుకోవాలి

● జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





**తల్లాడ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్. హుస్సేన్ ను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సోమవారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో హుస్సేన్ కాలుకు గాయమైన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న ఆమె ఆయనను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆమె పేరు పేరునా పలకరించారు. అక్కడకు వచ్చిన మహిళలతో కొద్దిసేపు ముచ్చటించి ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. హుస్సేన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తెలంగాణ ఉద్యమ నాయకులు తొండపు రవికుమార్, వినయ్ కుమార్, సురేష్ బాబు, రవి, జంపాలా కృష్ణ, సైదులు, రఫీ, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## అప్పయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర





**తల్లాడ, నవంబర్ 17 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని గొల్ల గూడెం గ్రామానికి చెందిన ఇస్నేపల్లి అప్పయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స త్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మం డల పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెం కట్ లాల్, సత్తుపల్లి నియోజక వర్గ బీసీ సెల్ మాజీ అధ్యక్షులు కోడూరు వీర కృష్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్,అంబెడ్కర్ యూత్ అధ్యక్షులు ఇస్నేపల్లి లక్ష్మణ్, ఇస్నేపల్లి వీరయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇక గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కాలంటే టోల్ కట్టాల్సిందే



**వేంసూరు నవంబర్ 17 ప్రజాజ్యోతి :**ఇక నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కాలంటే టోల్ రుసుము కట్టాలి.ఎంతో గొప్పగా నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం గురించి అందరికి తెలిసిందే వేంసూరు మండలం లో లింగపాలెం – వేంసూరు మధ్య గుండా ఇది వెళుతుంది,ఇక్కడ వాహనాలు దిగటానికి ఎక్కటానికి అవకాశం ఉంది కానీ ఎక్కాలన్న దిగాలన్న టోల్ రుసుము కట్టాలి నిర్మాణం చివరి దశలో ఉంది టోల్ గేట్ పనులు దాదాపు పూర్తిఅవుతుంది కొన్ని రోజుల్లో వాహనాలు పరుగులు పెట్టనున్నాయి వాహన దారులు చింతలపూడి అయిదు కిలోమీటర్లు ముందు అలాగే జంగారెడ్డిగూడెం మద్దె వద్ద వాహనాలు దిగటానికి అవకాశం ఉంది వాహనదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ విషయాన్ని ప్రజాజ్యోతి తెలియజేస్తుంది

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి నవంబర్ 17(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన కంచర్ల దావీదు,దుర్గ వారి కుమారుడు,కుమార్తె ధర్మతేజ,దీక్షితల నూతన వస్త్ర వేడుకలు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి, అభినందించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జక్కుల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## నవ శకం ఆధ్వర్యంలో వివిధ వృద్ధాశ్రమాలకు దుప్పట్ల పంపిణీ



**ముదిగొండ నవంబర్ 17(ప్రజా జ్యోతి ):**మధిర పట్టణంలో ఈరోజు నవ శకం ఆధ్వర్యంలో ,ఆదరణ ఫౌండేషన్ ,మరియు ఆర్కే ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు, చలికాలం కావడం వలన, ఈరోజు దుప్పట్లు పంచడం జరిగింది, ఈ కార్యక్రమంలో నవతరం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మధిర నవ శకం, ఇన్చార్జ్ మోదుగు కిరణ్, వారి సతీమణి మోదుగు స్పందన, మరియు కొమ్ము శ్రీను, కోట జయరాజు, పోలే,సుధాకర్, వేము రాములు గుండ్ల రత్నబాబు,,వేల్పుల పవన్, మాగి ముఖేష్, ఇరుగు పుల్లారావు, అమ్మ శ్యామ్,, మరియు, ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ, ఆదరణ సేవ, ఫౌండేషన్ చైర్మన్ ,నిస్సిహారిని, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా చేయూత, హైకేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ



**మధిర, ప్రజాజ్యోతి :** విద్యార్థులను క్రీడలలో ప్రోత్సాహం అందించే లక్ష్యంగా క్రీడా చేయూత, హైకేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మధిర మండల పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలకు రూ. 60 వేల రూపాయల క్రీడా సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్, వాలీబాల్ పోల్స్ ను ఆయా పాఠశాలల పి ఈ టి లకు అందించారు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఖో ఖో జట్టు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికి తీయడమే ఈ పంపిణీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా చే యూత అధ్యక్షుడు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఎంఇఒ ప్రభాకర్, గూడూరు కోటి రెడ్డి, జంగా కోటి రెడ్డి, హైకేర్ ఆసుపత్రి డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, శ్యామ్, ప్రమీల రాణి ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి రామరావు, పిడి చిన్నీ, రంజాన్, విజ్జి, హర్షిత, అపర్ణ, నరసింహరావు, చైతన్య, వీర రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు చెల్లించాలి ఏ ఐ టి యు సి

- ఎం ఈ ఓ కు వినతి పత్రం అందజేసిన కార్మికులు



**కల్లూరు, నవంబర్ 17, ప్రజాజ్యోతి :** మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికుల వేతనాలు బిల్లులు కోడు గుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎం ఈ ఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నుంచి ఏజెన్సీ కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలు కోడు గుడ్డు బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిచో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. బకాయిల భారంతో ఏజెన్సీ కార్మికులు ఇబ్బందులు పడుతూ ఇటు మధ్యాహ్నం భోజనం అటు కుటుంబాల భారం తో ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరం కావస్తున్న బిల్లు బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. అప్పు తీసుకొచ్చి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు కార్మికులు అందిస్తున్నారని సంవత్సరం నుంచి అందించాల్సిన వేతన బిల్లు బకాయిలు అందక ఏమి చేయాలో అర్థం కావట్లేదని కార్మికులు సందిగ్ధంలో ఉన్నారు. ఈ సమయంలో ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని తీసుకొచ్చే ఆలోచనను విరమించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వేతనాలు 10,000/-రూ ఇస్తానన్న హామీని అమలు పరచాలని ఈ విధంగా ఈ వారంలో రోజుకో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. తర్వాత పోస్ట్ కార్డు ఉద్యమంతో ముఖ్యమంత్రికి విన్నపాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు ఎం ఈ ఓ నివేదితకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు, జిల్లా మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు పాగా సత్యవతి, కోశాధికారి వెంకటలక్ష్మి, అప్పమ్మ, నాగలక్ష్మి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య



**కల్లూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి** భావితరాల భవిష్యత్తుకు వన సంపద జీవనాధారం,రోడ్డు భద్రత భావితరాలకు ఆదర్శమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య అన్నారు. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్కే షకీలా భాను అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య తల్లిదండ్రులైన షంబయ్య, తిరుపతమ్మ దంపతుల వర్ధంతి సందర్భంగా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించి రోడ్డు భద్రత– ప్రమాదాలను నివారించినట్లయితే కుటుంబాలకు ఆదర్శంగా ఉండటమే కాక మన పై ఆధారపడుతున్న కుటుంబాలకు మనమే జీవనమని అంతేకాక ప్రతి ఒక్కరు మొక్కలను నాటి జీవకోటికి మనుగడ ఇచ్చిన వారం అవుతామని ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరించి తల్లిదండ్రులపై గౌరవ మర్యాదలను పెంచుకొని హమార్యాదగా ప్రవర్తించక పెద్దలు చెప్పిన మాటలను ఏకీభవించి మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులుగా మార్చుకోవాలని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం లైన్స్ క్లబ్ శివప్రసాద్ కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయాగ్నస్టిక్ హబ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వున్న డయాగ్నస్టిక్ హబ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం. నరేందర్ తో కలిసి టి హబ్ (డయాగ్నస్టిక్ టెస్టింగ్ సెంటర్) ను ఆకస్మికంగా తనిఖీ చేసి ల్యాబ్ మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్స్ కు పలు సూచనలు చేశారు. డయాగ్నస్టిక్ హబ్ లోని ల్యాబోరేటరీ పరికరాలు, ల్యాబ్ టెక్నీషియన్ల విధుల్ని పర్యవేక్షించారు. ల్యాబోరేటరీ సేవల వేగాన్ని మరింత మెరుగుపరచాలని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని , ప్రజలకు వేగంగా నిర్ధారణా రిపోర్టులు అందించాలని, ల్యాబ్ టెస్టులకోసం వచ్చే పేషంట్లకు ఇబ్బందులు లేకుండా వాష్ రూం, త్రాగునీరు, సిట్టింగ్ సదుపాయాలు కల్పించాలని, ల్యాబోరెటరీ పరిసరాలు ఇన్ఫెక్షన్ లేకుండా చూడాలని తెలిపారు. కెమిస్ట్రీ ఎనలైజర్ కు చిన్న చిన్న సాంకేతిక లోపాలు ఏర్పడడం వల్ల ఈరోజు టెక్నీషియన్ వచ్చి రిపేర్లు చేపడుతారని తెలిపారు.గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ లో వున్న సెంట్రల్ ల్యాబ్ మరియు ఎమర్జెన్సీ ల్యాబ్ లో ఎమర్జెన్సి పరీక్షల నిర్వహణ ఆలస్యం కాకుండా జరుగుతున్నాయని, క్లినికల్ బయోకెమిస్ట్రీ,క్లినికల్ పాతోలజీ, మైక్రో బయాలజీ లకు సంబందించిన దాదాపు 134 టెస్టులను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 26 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, 4 యూ.పి.హెచ్. సి.లు, 9 బస్తీ దవాఖానలు, 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుండి ప్రతిరోజు డయాగ్నస్టిక్ హబ్ కు 1500 ల నుండి 2 వేల వివిధ రకాల శాంపిల్స్ టెస్టులకు వస్తున్నాయని,8 మంది ల్యాబ్ టెక్నీషియన్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బింధుశ్రీ, నోడల్ ఆఫీసర్ డా. సందీప్, ల్యాబ్ మేనేజర్ డి. బింధు భార్గవి అందుబాటులో వుండి పర్యవేక్షణ చేస్తారని, మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్ ఓవరాల్ పర్యవేక్షణ చేస్తారని, డయాగ్నస్టిక్( రోగ నిర్ధారణ) కు సంబంధించిన పరీక్షలు, సేవలు ప్రజలకు వేగంగా,శాస్త్రీయంగా జరుగుతున్నాయని,ఇంకా అదనపు పరికరాలు,సదుపాయల కోసం పై అధికారులకు వివరించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు.

## సామినేని రామారావును హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలి.

- రామారావు సతీమణి స్వరాజ్యం ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా హంతకులను అరెస్టు చేయాలి.
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్.



**పాలేరు ఆర్.సి నవంబర్17 ప్రజా జ్యోతి** సిపిఎం రాష్ట్ర నాయకులు చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికి 18 రోజులు అవుతున్న పోలీసులు దోషులను తేల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సామినేని రామారావు హత్య చేసిన హంతకులను వెంటనే తేల్చాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సామినేని రామారావు అత్య జరిగి హత్య జరిగి 18 రోజులు అవుతున్న హంతకులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హంతకులను అరెస్టు చేసే వరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఇది రాజకీయ హత్య అంటే పోలీసులు, కమిషనర్ ఏ మాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తుందన్నారు హత్య వెనక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందనే ఎవరైనా అంటే వారిపైనే పోలీస్ కేసు నమోదు చేస్తామని సీసీ హెచ్చరించడం సరైన పద్ధతి కాదన్నారు తాము చేసిన నేరాన్ని తప్పించుకోవడం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేరని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని ఆయన ధ్వజమెత్తారు. గ్రామానికి చెందిన ఐదుగురు హత్యలో ఉన్నారని స్వయాన పిటిషన్ ఇచ్చిన పోలీసులు పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. స్వరాజ్యం ఇచ్చిన ఫిర్యాదులో పేర్లు గల సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మండల కమిటీ సభ్యులు,గ్రామశాఖ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జనన మరణ ధ్రువపత్రాలు కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజానీకం



**కల్లూరు నవంబర్ 17 ప్రజా జ్యోతి** కల్లూరు నూతన మున్సిపాలిటీ లో జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుండడంతో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు.2025 మే 28 న నూతన మున్సిపాలిటీగా కల్లూరు ఏర్పడింది, దానికన్నా ముందు మున్సిపాలిటీ పరిధిలో జననాలు మరణాలు మున్సిపాలిటీ పరిధిలో సమాచారం మరియు మేజర్ గ్రామపంచాయతీ సమాచారం మున్సిపాలిటీలో అప్డేట్ కానందున లబ్ధిదారులు ఇబ్బందులు గురవుతున్న సందర్భంలో సోమవారం కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ కరుణశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వెంటనే స్పందించి తగు చర్యలు నిమిత్తం తగు సమాచారం పూర్తిస్థాయిలో అందించాలని మున్సిపాలిటీ కమిషనర్ కు సూచించారు. గత ఆరు నెలలుగా సుమారుగా 200 ధ్రువీకరణ పత్రములు కోసం బాధితులు ఎదురుచూస్తున్నారని అత్యవసర సమయంగా ఉన్న విద్యార్థులు పరీక్షల సమయంలో ఉన్న వారు అత్యవసరంగా ఇబ్బందులు పడుతున్నారని ధ్రువీకరణ పత్రములు వెంటనే అందించి ఆదుకోవాలని ప్రజలు డివిజనల్ పరిపాలన అధికారి కరుణ శ్రీ నీ సంబంధిత వ్యక్తులు కోట పుల్లారావు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావులు తోపాటు మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.